بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ  نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ  وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 08.03.2019 (Telugu)**

# ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల ఆసక్తికర ప్రస్తావన

## హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 08.03.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి. హజ్రత్ ఖైస్ బిన్ మిహ్సాన్ అన్సారి అయిన అనుచరులు అన్సర్‌లోని బనూ జరీఖ్ తెగకు చెందినవారు. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనారు.

రెండవ అనుచరులు హజ్రత్ జుబైర్ బిన్ అయాజ్. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు ఖజ్రజ్‌లోని బనూ జరీఖ్ తెగకు చెందినవారు హదీసులలో ఇట్లు గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఎవరో ఒక యూదుడు మంత్రము చేసినాడు. నవూజుబిల్లాహ్. దీని ప్రభావము వారి సల్లల్లాహు అలైహి వసల్లంపై పడెను. దువ్వెన, కేశములపై ఈ మంతమ్రు చేసి ఒక బావిలో పడవేసెబడెనని కథనములలో ప్రస్తావన గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత అక్కడి నుండి వాటిని తీసివేసిరి. హజ్రత్ జుబైర్ బిన్ అయాస్ ఆ దువ్వెన, కేశములను బావిలో నుండి బయటికి తీసిరని సహీ బుఖారిలోని షరహ్ ఫత్హుల్ బారీలో గలదు. మరో కథనము ప్రకారము హజ్రత్ ఖైస్ బిన్ మిహ్సాన్ తీసిరి. అందుకే ఈ ఇద్దరి అనుచరులను నేను ఒకే సారి ప్రస్తావించినాను. వీరిలో ఎవరు ఈ వస్తువులను తీసినారో అనే విషయము అంత ముఖ్యము కాదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఒకరి మంత్రము ప్రభావము చూపినదా ? అనే విషయము ముఖ్యమైనది. దీని వాస్తవికత ఏమిటి? ఈ విషయములో మన అభిప్రాయము ఏమిటో మనకు తెలిసి వుండవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యమునకు గురగుట, యూదుల తరపున వారిపై మంత్రము చేయబడినది ప్రజలు భావించుట అనే విషయము ఏ హదీసులో తెలుపబడినదో దాని పదాలు ఇట్లు గలవు. హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్హా ఇట్లనిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పై యూదుల ద్వారా మంత్రము చేయబడెను. దాని ప్రభావము ఎంత వరకు పడినదనగా కొన్ని సార్లు వారు ఒక పనిని చేయకున్నా చేసినట్లు భావించేవారు. ఒక పగలు లేదా రాత్రి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలాతో ఇట్లు దుఆ చేసిరి. ఓ ఆయిషా! నేను అల్లాహ్ తఆలాతో అడిగినది నాకు ఇచ్చి వేసెను. హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్హా ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్తా! మీరు అడిగినదేమిటి? అని నేను వేడుకొంటిని. అప్పుడు వారిట్లనిరి. నా వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చిరి. ఒకడు నా తల వద్ద కూర్చొనగా మరొకడు నా పాదముల వద్ద కూర్చొనెను. నా తల వద్ద కూర్చున్న వ్యక్తి నా పాదముల వద్ద కూర్చున్న వ్యక్తితో ఇట్లడిగెను. ఇతనికి అనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఏమైనది? మంత్రము చేయబడినదని రెండవ వ్యక్తి బదులిచ్చెను. ఎవరు మంత్రము చేసినాడని మొదటి వ్యక్తి అడిగెను. లబీద్ బిన్ ఆసిమ్ యూదుడు అని రెండవ వ్యక్తి బదులిచ్చెను. ఏ వస్తువుచే మంత్రము చేయబడెనని మొదటి వ్యక్తి అడిగెను. ఖర్జూరపు గెలలో పెట్టిన దువ్వెన, తల కేశములపై చేయబడెను. ఈ వస్తువులు ఎక్కడున్నవి? అని మొదటి వ్యక్తి అడిగెను. ఇవి జీ అర్వాన్ వారి

బావిలో వున్నవని రెండవ వ్యక్తి సమాధానమిచ్చెను. హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లనిరి. అనంతరం నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి ఆ బావి వద్దకు వెళ్లిరి. అక్కడి నుండి తిరిగి వచ్చిన తర్వాత ఇట్లనిరి. ఓ ఆయిషా! అల్లాహ్ ప్రమాణముగా! ఆ బావి నీళ్లు గోరింటాకు రసము వలె కనిపించుచుండెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. మంత్రము బలము వలన నీళ్ళు ఎర్రగైనవని తెలుపుటకు మంత్ర తంత్రము చేయు సందర్భమున గోరింటాకు లేదా ఇటువంటి ఏదో ఒక వస్తువు దానిలో కలిపే సాంప్రదాయము యూదులలో యుండెనని దీని ద్వారా తెలుస్తున్నది. హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లనిరి. నేనిట్లంటిని. ఔ దైవ ప్రవక్తా! మంత్రము చేసిన వస్తువును మీరు ఎందుకు దహనము చేయలేదు? రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా నాకు స్వస్థత ప్రసాదించినప్పుడు దానిని దహనము చేయుటకు నేను ఇష్టపడలేదు. తద్వారా ఏదో అపోహ ఏర్పడే అవకాశముండును. కావున ఆ వస్తువులను పాతి పెట్టవలెనని నేను ఆదేశించితిని. కనుక అవి పాతి పెట్టబడెను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఈ హదీసుతో ఒక వైపు యూదులకు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో గల శత్రుత్వము ఈ కథనముతో తెలియును. మరో వైపు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలా నిజమైన ప్రవక్త అని కూడ స్పష్టమగుచున్నది. ఎందుకనగా యూదులు వారికి విరుద్ధంగా చేయుచున్న ఈ విషయములన్ని వారికి అల్లాహ్ తఆలా తరపున తెలుపబడెను. వారికి పరోక్ష విషయములు తెలియుట. యూదులు తమ లక్ష్యములో విఫలమగుట వారు నిజమైన ప్రవక్త అనుటకు ఒక స్పష్టమైన నిదర్శనము. ఏది ఏమైనప్పటికి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు వెలువడించిన ఫలితమే నిజమైనది. అనగా యూదుల మంత్ర ప్రభావము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై పడలేదు. అది కేవలం మరచిపోవు వ్యాధి మాత్రమే. యూదుల ఈ చర్యలను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపి వారి సల్లల్లాహు అలైహి వసల్లంపై మంత్రము చేసినారనే ఆలోచనను బాహ్య రూపంలో కూడ విఫలము చేసెను. వారి వ్యాధిని చూసి మేము చేసిన మంత్రము ప్రభావము చూపినదని వారు అపోహ పడుచు ఆనంద పడుచున్న విషయ వాస్తవమును కూడ ప్రత్యక్షము చేసెను.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇట్లనిరి. నవూజుబిల్లాహ్. హుదైబియా శాంతి ఒప్పందము తర్వాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఒక యూద వంశీకుడైన దాంబికుడు లబీద్ బిన్ ఆసిమ్ మంత్రము చేసినందున వారీ మంత్రములో చాలా కాలము వరకుండిరి. ఈ రోజులో వారు చాలా ఎక్కువ మరచిపోయేవారు. కొన్ని సార్లు చేయని పినిన చేసినారని భావించేవారు. మరికొన్ని సార్లు తమ సతీమణి గదికి వెళ్లకున్నను నేను ఫలానా సతీమణి గదికి వెళ్ళి వచ్చినానని భావించేవారు. తుదకు ఒక దైవ స్వప్నము ద్వారా ఈ కుట్ర యదార్థమును అల్లాహ్ తఆలా వారికి తెలుపెను. ఈ కథనము ఏ విధంగా ప్రస్తావించెబడెననగా వాస్తవమును తెలుసుకొనుట చాలా కష్టమయ్యెను. ఈ కథనమునన్నిటిని నమ్మినచో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభమైన, పవిత్రమైన వ్యక్తిత్వము ఒక బలహీన మనస్థత్వము కలిగివుండిరని రుజువగును. నవూజుబిల్లాహ్. వారిని ప్రాపంచిక వ్యవహారములలో వారి దుష్ట శత్రువులు తమ మంత్ర దండముతో తోచిన విధ:గా మార్చుకునేవారు, వారిని తమ అపవిత్ర మంత్రము వారి హృదయము, మనసును ఆటలాండిచేవారు. ఈ మంత్రమును ఎదురించుటలో వారు అచేతనంగా వుండిపోయేవారు. నవూజుబిల్లాహ్. ఈ కథనముల గురించి వివేకము, చరిత్రానుసారము ఆలోచించినచో,

కథనములను పరిశోధించినచో కొన్ని తాత్కాలిక ఆవేదనలు, ఏర్పడిన శారీరక బలహీనత వలన ఏర్పడిన ఇదొక మతిమరుపు వ్యాధి అని స్పష్టమగును. తద్వారా కొందరు దుష్టులైన శత్రువులు ఇదే సాకుగా ముస్లిముల ప్రవక్తపై మేము మంత్రము చేసినామని ప్రచారము చేసిరి. కాని అల్లాహ్ తఆలా వారు సల్లల్లాహు అలైహి వసల్లంనకు త్వరగా ఆరోగ్యము ప్రసాదించి శత్రువులను అపహాస్యమునకు గురి చేసెను. తద్వారా దాంబికుల అసత్య ప్రచారము మట్టిలో కలిసిపోయెను.

దుష్ట శక్తులను అందరికంటే ఎక్కువ నలిపివేసిన వ్యక్తి గతములో పుట్టలేదు, భవిష్యత్తులో పుట్టడు. ప్రపంచవ్యాప్త దుష్ట శక్తులను జయించిన మహా గొప్ప, సర్వోన్నత ప్రవక్త గురించి ఒక నీచుడైన యూద వంశీకుని దుష్ట మంత్రమునకు బలైనారని భావించుట అవివేకమగును. ఇలా ఆలోసించరాదు కూడ. ఇది మా ప్రకటన మాత్రమే కాదు. స్వయంగా ప్రపంచ యజమాని దీనిని ఖండించిరి. వారికి నా సర్వము అంకితబగుగాక! ఒక హదీసుతో ఈ విషయము స్పష్టమగును. హ్రజత్ ఆయిషా (రజి) ఇట్లడిగిరి. ఓ దైవ ప్రవక్తా! నా వెంట షైతాన్ వున్నాడా? అవునని వారనిరి. ప్రతి మానవునితో షైతాన్ వున్నాడా? అని హ్రజత్ ఆయిషా (రజి) అడిగిరి. అవునని వారనిరి. హ్రజత్ ఆయిషా (రజి) ఆశచర్యపడి ఇట్లడిగిరి. ఓ దైవ ప్రవక్తా! మీ వెంట కూడ షైతాన్ వున్నాడా? వారిట్లనిరి. అవును. కాని అల్లాహ్ తఆలా షైతాన్‌పై నాకు విజయము నొసంగెను. కావున నా షైతాన్ కూడ ముస్లిం అయ్యెను. ఇంతటి స్పష్టమైన, ఖచ్చితమైన ఆదేశమున్నను పవిత్ర ఖుర్ఆన్ ప్రకారము ప్రకోపమునకు గురైన జాతికి చెందిన యూదుడైన దాంబికుడు తన షైతాన్ సహాయముతో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం లాంటి గొప్ప స్థాయి గల ప్రవక్తపై మంత్రము చేసియుండవచ్చునని, ఈ మంత్ర ప్రభావము వారు చాలాఇ కాలము వరకు ఇబ్బందికి గురై బాధ పడిరని ఎలా భావించవచ్చును? వారిట్లు వ్రాసిరి. సహీ బుఖారిలో కూడ హ్రజత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా నోట ప్రస్తావించబడిన ఈ సంఘటన వాస్తవమేమిటనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమగును. ఈ విషయములో గుర్తుంచుకోవలసిన అన్నిటికంటే మొదటి విషయమేమనగా ఊహా జనిత ఈ మంత్రము హుదైబియా శాంతి ఒప్పందము తర్వాత సంభవించినది. ఖురైషీయులు నివారించినందున బాహ్యముగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం విఫలమై తిరిగి వచ్చిరి. ఈ బాహ్య విఫలము ఎంతో తీవ్ర బాధకు గురి చేసెను. ఎందుకనగా అవిశ్వాసులు, దాంబికులు అవహేళన, అపహాస్యము చేయడం మొదలు పెట్టిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరోగ్యముపై ఇది గట్టి ప్రభావము చూపెను. వారు కొంత కాలము వరకు చాలా ఆందోళనకు గురైరి. ఈ కారణముల వలన వారి ఎముకలు, వారి జ్ఞాపక శక్తిపై చాలా ప్రభావము పడెను. కావున వారు కొంత కాలము వరకు మతిమరుపు వ్యాధికి గురైరి. ఇప్పుడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యానికి గురైనారని, వారు ఎముకల బలహీనత, జ్ఞాపకలేమి వలన వారికి మతిమరుపు వ్యాధి సోకెనని యూదులు, దాంబికులు చూచి తమ అలవాటు ప్రకారము మేము ముస్లిముల ప్రవక్తపై మంత్రము చేసినామని, వారి మతిమరుపు వ్యాధి దీని ఫలితమేనని వారు ప్రచారము చేయడం మొదటు పెట్టిరి. నవూజుబిల్లాహ్. వారు తమ ప్రాచీన పద్ధతి ప్రకారము బాహ్య రూపంలో దువ్వెనలో కొన్ని కేశములను ముడి వేసి ఒక బావిలో పాతిపెట్టిరి.

వారి ఈ ఊహాజనిత మంత్రము గురించి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారము అందగా ఈ కుట్రను బట్టబయలు చేయుటకు అల్లాహ్ తఆలా ఆస్థానములో వారు దుఆ చేసిరి. అల్లాహ్ తఆలా వారి దుఃఖపూరిత దుఆలను ఆమోదించి ఒక స్వప్నము ద్వారా వారికి వాస్తవమును తెలియజేసెను. పవిత్ర ఖుర్ఆన్‌లో

అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَلَا يُفْلِحُ السَّاحِرُ حَيْثُ أَتَىٰ అనగా దైవసందేశహరులపై ఏ మాంత్రికుడు ఎంతగా, ఏ కొణంలో దాడి చేసినా సఫలము కాలేదు. ఇంకను ఇట్లనెను. يَقُوْلُ الظّٰلِمُوْنَ اِنْ تَتَّبِعُوْنَ اِلَّا رَجُلًا مَّسْحُوْرًا అనగా అన్యాయవర్తులు ఇట్లందురు. మంత్రమునకు గురైన ఒక వ్యక్తిని మాత్రమే మీరు అనుసరించుచున్నారు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. హదీసు పదములు, వివరించు పద్ధతి, ఆరబ్ సామెతను బట్టి గమనించినచో బుఖారిలోని ఈ హదీసు నిశ్చయముగా (హికాయత్ అనిల్ ఘైర్) వ్యంగ్య కథనమని భావించబడును. హికాయత్ అనిల్ ఘైర్ అనగా ప్రస్తావించు వ్యక్తి తను చెప్పుచున్నట్లు చెప్పును. కాని వాస్తవానికి ఇతరుల మాటలను చెప్పును. ఈ కథనము అనువాదము ఇట్లగును. ఒక సారి వారు మంత్రమునకు గురైరి, కావున కొన్ని రోజులు వారు చేయని పనిని చేసినట్లు భావించేవారని శత్రువులు ప్రచారము చేయడం మొదలు పెట్టిరని హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్హా ఉల్లేఖించిరి.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. మనము ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి అంతస్థులను అర్థము చేసుకొని, గ్రహించువారమైనాము. అల్‌హందులిల్లాహ్.

BOOK POST (PRINTED MATTER)

To,

.....................................................................

.....................................................................

.....................................................................